జ్ఞానాపురంలో మలేరియా అధికారి పర్యటన



విశాఖపట్నం, జననేత న్యూస్: సౌత్ జోన్ 41వ వార్డ్ జ్ఞానపురంలో జిల్లా మలేరియా అధికారి జి.వరప్రసాద్ రెడ్డి, సహాయ మలేరియా అధికారి బి.నాగభూషణరావు పర్యటించారు. జ్ఞానాపురంలో 8 ఏళ్ల బాలుడికి డెంగ్యూ జ్వరం నమోదైన కారణంగా ఆయా ప్రాంతాలను సందర్శించి డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బావుల్లో క్లోరినేషన్ చేయించాలని, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఫీవర్ సర్వే చేసి జ్వర పీడితులు, అనుమానితులను గుర్తిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం, ఆశాలు, సబ్ యూనిట్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.